ఈ-పేపర్ తెలుగు డైలీ 8PM

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

శనివారం 10, జూన్ 2023

# ఘనంగా అన్నపూర్ణనగర్ సాయిబాబా ఆలయ ప్రథమ వార్షికోత్సవం..

### పూజలు చేసిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 10:** గోల్నాక డివిజన్ అన్నపూర్ణ నగర్ "సాయిబాబా ఆలయం" ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఇయ్యాల ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ హాజరై.. బాబాకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులతో పాటు ఆలయ కమిటీ ప్రతినిధులు బి.ఎట్టయ్య, నర్సింగ్ ముదిరాజ్, నాగ రాజ్ గౌడ్, వి. నర్సింహ, కె. కిష్టయ్య, బి.మల్లికార్జున్, జి. రామసామి, కె.సుధాకర్, నరేందర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.





రైతుల సంక్షేమమే ధ్యేయంగా.. మోడీ సర్కార్ పాలన

2



స్వపరిపాలనలో సుపరిపాలన అందిస్తున్నాం : మంత్రి కేటీఆర్

2



మెరిట్ విద్యార్థులకు హెలికాప్టర్ రైడ్..

2

### అంబర్‌పేట నియోజకవర్గ ప్రజలకు గుడ్ న్యూస్

# వచ్చే నెల నుంచే 'గృహలక్ష్మి'

- సొంత స్థలం ఉండి ఇల్లు నిర్మించుకునేందుకే ఈ కొత్త పథకం
- ఆర్థిక స్థోమత లేని లబ్ధిదారులకు రూ.3లక్షల సాయం
- నియోజకవర్గంలో మూడు వేల మందికి రూ. 90 కోట్ల నిధులు

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 10:** అసెంబ్లీ ఎన్నికలకు టైం దగ్గర పడటంతో కీలక హామీలపై ఫోకస్ పెంచే పనిలో పడింది బీఆర్ఎస్ సర్కార్. ముఖ్యంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లపై చాలా మంది బోలేదు ఆశలు పెట్టుకున్నప్పటికీ... ఇంకా కలగానే మిగిలింది. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాల విషయంలో ప్రభుత్వ అంచనాలు తప్పడంతో సొంత జాగలో ఇల్లు కట్టుకునేందుకు తెలంగాణ సర్కార్ 'గృహలక్ష్మి' అనే సరికొత్త పథకాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే... రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల మందికి ఈ పథకం కింద రూ. 3 లక్షల ఆర్థిక సాయం అందజేయాలని తెలంగాణ సర్కార్ నిర్ణయించింది. అయితే దీనికి సంబంధించి నిబంధనలు మాత్రం రేపో మాపో విడుదలయ్యే అవకాశం ఉంది. మరోవైపు ప్రభుత్వ ప్రకటనతో ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తున్న వారిలో ఆశలు చిగురిస్తున్నాయి.

ఈ క్రమంలో సొంత జాగ ఉన్న వారికి ఆర్థిక సాయం అందించేందుకు సర్కార్ రెడీ అయింది.

**గృహలక్ష్మి పథకం కింద రూ. 3 లక్షల సాయం...**

సొంత జాగాలున్న పేదలకు ఇళ్ల నిర్మాణం కోసం 'గృహలక్ష్మి' పథకం కింద రూ. మూడు లక్షల చొప్పున ఆర్థికసాయం అందించాలని రాష్ట్ర సర్కార్ నిర్ణయించింది. తొలి విడతలో రాష్ట్ర వ్యాప్తగా నాలుగు లక్షల మందికి రూ. 3 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తారు. ఒక్కో నియోజకవర్గానికి మూడు వేల ఇళ్ల చొప్పున 119 నియోజకవర్గాలకు ఇస్తారు. వీటితో పాటు 43 వేల ఇళ్లు రాష్ట్ర కోటాలో ఉంటాయి.




రూ. 12 వేల కోట్లతో ఈ పథకాన్ని అమలు ప్రభుత్వం అమలు చేస్తోంది. అయితే ఈ ఇళ్ల సాయాన్ని ఆ ఇంట్లోని గృహిణి పేరిటే మంజూరు చేస్తారు

**అసలు నిబంధనలేంటీ..?**

అయితే ఈ స్కీమ్‌కు ఎలాంటి నిబంధనలు ఉంటాయన్న ఆసక్తి అందరిలోనూ నెలకొంది. గతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల ద్వారా ఇళ్లు పొందిన వారు ఈ స్కీమ్ కు అర్హులు అవుతారా..? ఏ ఏ అంశాలను ప్రతిపాదికన తీసుకుంటారు..? ఇంటి నిర్మాణానికి కనిష్ఠంగా ఎన్ని గజాల స్థలం ఉండాలి..? భూమి మగవారి పేరుపై ఉన్నప్పటికీ.. ఆ ఇంట్లోని మహిళని లబ్ధిదారుగా గుర్తిస్తారా..? తెల్లరేషన్ కార్డు తప్పనిసరి చేస్తారా..? వంటి ప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి.

**నియోజకవర్గంలో మూడు వేల మందికి రూ.90 కోట్లు చేకూరనున్న లబ్ధి**

రాష్ట్ర వ్యాప్తంగా 4లక్షలు.. ఒక్కో నియోజకవర్గానికి 3వేల చొప్పున 119 నియోజకవర్గాల్లో ఇండ్లు నిర్మించాలని నిర్ణయించారు. అంతే కాకుండా 43వేల ఇండ్లు రాష్ట్ర కోటాలో పెట్టాలని నిర్ణయించాం. నాలుగు లక్షల ఇండ్లకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ప్రారంభించి, ఇండ్ల నిర్మాణాన్ని వెనువెంటనే చేపట్టాల్సి ఉంటుంది. దీంతో మన అంబర్ పేట నియోజకవర్గానికి కూడా 3 వేల మంది లబ్ధిదారులకు రూ. 90 కోట్లు మంజూరు చేయనున్నారు.

### గృహలక్ష్మిని సద్వినియోగం చేసుకోవాలి

**- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్**

సొంత స్థలం ఉండి ఇల్లు నిర్మించుకునే పేదల కోసం సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా 'గృహలక్ష్మి' పథకం తీసుకొచ్చారు. ఈ పథకంతో నియోజకవర్గంలో మూడు వేల మంది లబ్ధి పొందనున్నారు. ఒక్కక్కరికి రూ. 3లక్షల చొప్పున సాయం అందజేస్తాం. కేవలం మన నియోజక వర్గానికే రూ.90 కోట్లు నిధులు మంజూరు అయ్యాయనే విషయం మీకు చెప్పేందుకు గర్వ పడుతున్నా...అర్హులైన లబ్ధిదారులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి.





**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 10:** అన్నపూర్ణ నగర్ సాయిబాబా ఆలయంలో మొదటి వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు చేస్తున్న స్థానిక కార్పొరేటర్ దూసరి లావణ్య, బీఆర్ఎస్ నేత దూసరి శ్రీనివాస్ గౌడ్



## ఉచిత వైద్య శిబిరానికి స్పందన

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 10:** హిమాయత్ నగర్ డివిజన్ వెంకటేశ్వర కాలనీ కమ్యూనిటీ హాల్లో కామినేని హాస్పిటల్ ఆధ్వర్యంలో ఇయ్యాల ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన వచ్చింది. ఈ శిబిరాన్ని స్థానిక కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ ప్రారంభించారు. ఈ శిబిరంలో పలువురు వ్యాధిగ్రస్తులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ దుర్గాప్రసాద్, బీజేపీ రాష్ట్ర నాయకులు జి.రామన్ గౌడ్, మహేష్, మల్లేష్, సాయి, హితేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన చేప ప్రసాద పంపిణీ..

**అభినందనలు తెలిపిన మంత్రి తలసాని**

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 10:** చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమాన్ని ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించడం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అందరికీ అభినందనలు తెలిపారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో శుక్రవారం నిర్వహించిన చేప ప్రసాదం కోసం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రతి ఒక్కరికి చేప ప్రసాదం పంపిణీ చేసిన బత్తిన హరినాథ్ గౌడ్, కుటుంబ సభ్యులు, అక్కడకు వచ్చిన వారికి ఉచితంగా అల్పాహారం, భోజనం అందించిన స్వచ్ఛం సంస్థలు, వలంటీర్లు, జీహెచ్ఎంసీ, పోలీస్, ట్రాఫిక్, ఎలక్ట్రికల్, వాటర్ వర్క్స్, హెల్త్, శానిటేషన్, ఫైర్, మత్స్య, ఆర్అండ్‌బీ తదితర శాఖల అధికారులతో పాటు ఎగ్జిబిషన్ గ్రౌండ్ సొసైటీ సభ్యులు, మీడియా ప్రతినిధులకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు.



## బీసీ బంధు నిబంధనలు సడలించాలి

**తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం.**

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 10:** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన బీసీ కుల వృత్తులు, చేతివృత్తి దారులకు రూ.లక్ష రూపాయల



ఆర్థిక సహాయంలో నిబంధనలు సడలించాలని తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం కోరింది. ఇయ్యాల ఆంబర్ పేట లో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు డాక్టర్ వేములవాడ మధన్ మోహన్, గౌరవ అధ్యక్షులు డాక్టర్ లాలుకోట వెంకటాచారి మాట్లాడుతూ.. బీసీ బంధు కోసం ముఖ్యంగా కుల, ఆదాయ ధృవీకరణ పత్రాల జారీలో రాష్ట్రం లోని విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ జాతీయులు అందరూ అనేక సమస్యల్ని ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ క్రమంలో కుల ఆదాయ ధృవీకరణ పత్రాలు లేకుండా కేవలం ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ల ను మాత్రమే పరిగణంలోకి తీసుకుని లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించాలని వారు కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం కోశాధికారి రాగిఫణి రవీంద్రా చారి, రంగారెడ్డి జిల్లా సంఘం అధ్యక్షులు పులిగిళ్ళ శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మారోజు సుదర్శనాచారి, హైదరాబాద్ జిల్లా సంఘం అధ్యక్షులు నాగారం భాస్కరా చారి తదితరులు పాల్గొన్నారు.

## రేపు అంబర్ పేటకు కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 10:** మహాజన్ సంపర్క్ అభియాన్ లో భాగంగా అంబర్ పేట నియోజకవర్గంలో సంయుక్త మోర్చాల సమావేశం రేపు ఆదివారం ఉదయం 10 గంటలకు మహారాణా ప్రతాప్ హల్ లో నిర్వహిస్తున్నట్లు బీజేపీ నేత గంధమల్ల ఆనంద్ గౌడ్ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు, బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్, జిల్లా అధ్యక్షులు డాక్టర్ గౌతంరావు పాల్గొంటారని ఆయన తెలిపారు. నియోజకవర్గం బీజేపీ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తు పాల్గొనాలని ఆయన కోరారు.





## పెన్షన్ పెంపుదల..హర్షం..

### అంబర్‌పేటలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 10:** రాష్ట్రంలో దివ్యాంగులకు ఇస్తున్న పెన్షన్‌ను మరో వెయ్యి రూపాయలు పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన ప్రకటనపై అంబర్ పేట నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. దివ్యాంగులకు ప్రస్తుతం ఇస్తున్న రూ.3,116కు వెయ్యి రూపాయలు కలిపి రూ.4,116 అందజేస్తామని ప్రకటించడం పట్ల ఇయ్యాల గోల్నాక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద బీఆర్ఎస్ యువనేత, అడ్వకేట్ కాలేరు మణికాంత్ ఆధ్వర్యంలో సుమారు 50 మంది దివ్యాంగులు, బీఆర్ఎస్ నాయకులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ దివ్యాంగులకు పింఛను పెంచి మరోసారి గొప్ప మనసును చాటుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పులిజాల గెల్వయ్య, ఆర్ కే బాబు, రాము, లక్ష్మణ్, సురేశ్ గౌడ్, సాయి, సంతోష్, వెంకటేశ్, భీష్మ దేవ్, రమేష్ నాయక్, నిరంజన్, యాదగిరి, కర్ణాకర్, శివ కుమార్, బిక్షపతి, సరిత, శివ, శ్రవణ్ కుమార్, దివ్యాంగుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కాలనీలో కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ పర్యటన

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 10:** అంబర్ పేట డివిజన్ ఎంసీహెచ్ కాలనీలో కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ పర్యటించారు. స్థానికులను అడిగి ఆయన సమస్యలు తెలుసుకున్నారు. ముఖ్యంగా డ్రైనేజీ సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు విన్నవించగా.. సంబంధిత సిబ్బందిని పిలిపించి సమస్యను పరిష్కరించారు. కార్పొరేటర్ వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



# విదేశీ గడ్డపై సొంత దేశాన్ని విమర్శించడం ఏ నాయకుడికీ తగదు: రాహుల్‌పై అమిత్ షా



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూన్ 10:** విదేశీ పర్యటనల్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత అంతర్గత రాజకీయాలను ప్రస్తావించడంపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ తమ పూర్వీకుల నుండైనా నేర్చుకోవాలని సూచించారు. అమెరికా పర్యటనలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై రాహుల్ విమర్శలు చేసిన విషయం తెలిసిందే. దీనిపై అమిత్ షా మండిపడ్డారు. భారత్ లో వేసవి తాపాన్ని తప్పించుకునేందుకు రాహుల్ విదేశీ పర్యటనలు చేస్తున్నారని, అలా వెళ్లిన ప్రతిసారి దేశంపై విమర్శలు గుప్పిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.
విదేశీ గడ్డపై సొంత దేశాన్ని విమర్శించడం ఏ నాయకుడికీ తగదని అన్నారు. రాహుల్ తీరును దేశ ప్రజలు గమనిస్తున్నారన్నారు. మోదీ నేతృత్వంలో భారత్‌లో అనేక మార్పులు వచ్చాయన్నారు. అయినా కాంగ్రెస్ విమర్శలు చేస్తోందన్నారు. సెంగోల్ ప్రతిష్ఠాపనను కాంగ్రెస్ వ్యతిరేకించిందని, కానీ దీనిని తొలి ప్రధాని నెహ్రూ ప్రతిష్ఠించాల్సిందన్నారు. ఆయన చేయని పనిని మోదీ చేశారని చెప్పారు. ఆర్థిక వ్యవస్థను మెరుగు పరచడం, డిజిటలైజేషన్, సంక్షేమ పథకాలు, కరోనా వ్యాక్సినేషన్.. ఇలా ఈ విజయాలను కాంగ్రెస్ జీర్ణించుకోలేకపోతోందన్నారు. మన్మోహన్, మోదీ పాలనను సరిపోల్చుకోవాలని సూచించారు.

# అన్ని రంగాల్లో తెలంగాణ గణనీయమైన పురోగతి : సీఎస్ శాంతి కుమారి



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్ , జూన్ 10:**
తెలంగాణ రాష్ట్రం ఈ 9 ఏండ్ల కాలంలో అన్ని రంగాల్లో గణనీయమైన పురోగతిని సాధించిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గదర్శకత్వంలో దేశంలో మరే రాష్ట్రం సాధించని అభివృద్ధిని తెలంగాణ సాధించిందని శాంతి కుమారి పేర్కొన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఇయ్యాల తెలంగాణ సుపరిపాలన దినోత్సవంగా పాటించారు. ఈ సందర్భంగా ఎంసీఆర్ హెచ్‌ఆర్డీలో ఏర్పాటు చేసిన సుపరిపాలన దినోత్సవ కార్యక్రమానికి సీఎస్ శాంతి కుమారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డీజీపీ అంజనీ కుమార్, ప్రిన్సిపల్ సీసీఎఫ్ డోబ్రీయల్‌తో పాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, హెచ్‌వోడీలు, పోలీస్ అధికారులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# మెరిట్ విద్యార్థులకు హెలికాప్టర్ రైడ్..

## టాపర్లకు రూ.1.5 లక్షల రివార్డు

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూన్ 10:** 10, 12 తరగతుల్లో మెరిట్ సాధించిన 78 మంది విద్యార్థులను ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం హెలికాప్టర్‌లో తిప్పింది. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ప్రేమ్‌సాయి సింగ్ పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఎనిమిది మంది పిల్లలను ఒక గ్రూపుగా విభజించి హెలికాప్టర్‌లో తిప్పారు. రైడ్ ముగిసిన అనంతరం ముఖ్యమంత్రి భూపేశ్ బగేల్.. విద్యార్థులకు స్వామి ఆత్మానంద్ మేధావి ఛత్ర ప్రోత్సాహన్ యోజన కింద మెరిట్ సర్టిఫికెట్లు అందించారు. ప్రతిభా సమ్మాన్ పేరిట నిర్వహించిన ఈ వేడుకలో సీఎం?.. విద్యార్థులకు రూ. 1.5లక్షలు ప్రోత్సాహకం అందించారు.



మెరిట్ లిస్ట్‌లో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులను గోల్డ్? మెడల్?, ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థులను సిల్వర్ మెడల్‌తో సత్కరించారు.
కాగా.. రాష్ట్రవ్యాప్తంగా ఈ సంవత్సరం వెలువడిన 10 తరగతి ఫలితాల్లో 48 మంది విద్యార్థులు, 12 తరగతి ఫలితాల్లో 30 మంది విద్యార్థులు మెరిట్ సాధించారు. వీరితో పాటు 10, 12 తరగతుల్లోని ప్రతిభావంతులైన గిరిజన విద్యార్థులకు 'హెలికాప్టర్ రైడ్' కల్పించి సర్టిఫికెట్లు అందజేశారు. తమ పిల్లలు పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించినందుకు వారి తల్లిదండ్రులు సైతం సంతోషిస్తున్నారు. 'హెలికాప్టర్ రైడ్' కార్యక్రమాన్ని నిర్వహించినందుకుగాను రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. అయితే గతేడాది కూడా రాష్ట్ర ప్రభుత్వం 125 మంది మెరిట్ విద్యార్థులకు హెలికాప్టర్ రైడ్ కల్పించింది.

# 19న హరితోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తాం

## - పీసీసీఎఫ్ డోబ్రియాల్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 10:**
ఈ నెల 19న రాష్ట్రవ్యాప్తంగా అటవీశాఖ ఆధ్వర్యంలో హరితోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని పీసీసీఎఫ్ ఆర్ఎం డోబ్రియాల్ పేర్కొన్నారు. కార్యక్రమం ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులు, జిల్లా అధికారులతో





శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటు తర్వాత చాలా ముందు చూపుతో ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణకు హరితహారం ప్రారంభించారని, ఈ పథకం అద్భుత విజయాలు సాధించిందని తెలిపారు. అదే ఉత్సాహంలో దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నిర్వహించే హరితోత్సవాన్ని అందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.గ్రామస్థాయి నుంచి, మండలం, జిల్లా, రాష్ట్రవ్యాప్తంగా మొక్కలు నాటాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వర్షాలకు అనుగుణంగా తొమ్మిదో విడత హరితహారాన్ని ప్రారంభించి, ముమ్మరం చేయాలని సూచించారు. సమావేశంలో సీఎం ఓఎస్‌డీ ప్రియాంక వర్గీస్ మాట్లాడుతూ హరితహారం విజయాలపై ప్రచారం చేయాలన్నారు. ప్రజల్లో మరింతగా పర్యావరణ స్పృహ పెరిగేలా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు.

# మందికి పుట్టిన బిడ్డ మాదే:...బీజేపీ పరిస్థితి

## - మంత్రి హరీశ్ రావు

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 10:** హైదరాబాద్ నీటి కష్టాలను సీఎం కేసీఆర్ తీర్చారని మంత్రి హరీశ్ రావు అన్నారు. గతంలో తాగునీటి కోసం దివంగత ఎమ్మెల్యే పీ. జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలు ధర్నాలు



చేశారు, కానీ ఇప్పుడు అలాంటి పరిస్థితులు తెలంగాణలో లేవన్నారు. మహారాష్ట్రలో తొమ్మిది రోజులకు ఒకసారి నీళ్లు వచ్చే ప్రాంతాలు కూడా ఉన్నాయని చెప్పారు. హైదరాబాద్‌లోనే కాదు.. పల్లెల్లో కూడా ముఖ్యమంత్రి కేసీఆర్ 24 గంటలు కరెంటు ఇస్తున్నారని తెలిపారు. దీంతో ఇన్వర్టర్లు, కన్వర్టర్లు, జనరేటర్లు కనిపించకుండా పోయాయన్నారు. హైదరాబాద్ కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో పడకల దవాఖాన నిర్మాణానికి మంత్రి హరీశ్ రావు శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ రాకముందు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు 30 శాతం ఉంటే, ప్రస్తుతం అవి 70 శాతానికి చేరాయన్నారు. మనవద్ద అల్లావుద్దీన్ అద్భుత దీపం లేదని, కష్టపడి పనిచేస్తేనే ఇదంతా సాధ్యమయిందని చెప్పారు.

# స్వపరిపాలనలో సుపరిపాలన అందిస్తున్నాం : మంత్రి కేటీఆర్




**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 10:**
తెలంగాణ రాష్ట్రం 9 వసంతాలు పూర్తి చేసుకుంది. దశాబ్ది ఉత్సవాల్లో ఇయ్యాల సుపరిపాలన దినోత్సవం అని రాష్ట్ర ఐటీ, మున్సిపాలిటీ శాఖ మంత్రి కేటీఆర్ తెలిపారు. తెచ్చుకున్న రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్నాం. గతంలో 10 జిల్లాలు ఉండేవి. స్వరాష్ట్రంలో 33 జిల్లాలు చేసుకున్నాం. కొత్త మున్సిపాలిటీలు, మండలాలు, గ్రామపంచాయతీలు ఏర్పాటు చేసుకున్నాం. అధికార వికేంద్రీకరణతో పరిపాలన ప్రజలకు చేరువైంది. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వాలు పని చేయాలి. అప్పుడే ఏ ప్రభుత్వమైనా ప్రజల మన్ననలు పొందుతోంది అని మంత్రి కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్ హైటెక్స్‌లో జీహెచ్ఎంసీ వార్డు ఆఫీసర్ల శిక్షణ కార్యక్రమంలో మంత్రి కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.
రాష్ట్ర జనాభా సుమారు 4 కోట్లు. కోటి 25 లక్షల మంది హైదరాబాద్‌లో ఉన్నారని కేటీఆర్ పేర్కొన్నారు. హైదరాబాద్ అభివృద్ధికి ప్రణాళిక ప్రకారం పని చేయాలని సీఎం కేసీఆర్ సూచించారు. ప్రజల సమస్యలు స్థానికంగానే అధికారులు పరిష్కరించాలన్నదే సీఎం కేసీఆర్ సంకల్పం. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి వద్దకు రావడమంటే ఆ వ్యవస్థలో లోపమున్నట్లు లెక్క కేటీఆర్ తెలిపారు.

# రైతుల సంక్షేమమే ధ్యేయంగా.. మోడీ సర్కార్ పాలన

## - కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి


**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 10:**
కేంద్ర ప్రభుత్వం రైతులను అన్ని రకాలుగా ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర మంత్రి కిషన్?రెడ్డి తెలిపారు. నాంపల్లిలోని బీజేపీ స్టేట్ ఆఫీస్?లో ఆయన మాట్లాడుతూ.. బీజేపీ అధికారంలోకి వచ్చాక పంటలకు కనీస మద్దతు ధర 60 నుంచి 80 శాతానికి పెంచినట్లు వెల్లడించారు. కాలానుగుణంగా పంటల బీమా పథకంలో మార్పులు తీసుకువస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా పంటల బీమా పథకం అమలు సరిగ్గా జరగట్లేదని అన్నారు. దేశంలో 52 శాతం పాల ఉత్పత్తి పెరిగిందన్నారు.
2009 - 2014 వరకు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 1.52 లక్షల మెట్రిక్? టన్నుల పప్పు ధాన్యాలు కొనుగోలు చేసిందని తెలిపారు. ప్రధాని నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చిన తరువాత గత నాలుగేళ్లలోనే 82.21 లక్షల మెట్రిక్? టన్నుల పప్పు దినుసులను కేంద్ర ప్రభుత్వం సేకరించినట్లు చెప్పారు. అన్ని పంటకు కనీస మద్దతు ధర పెంచుతూ రైతులకు అండగా నిలుస్తున్నామన్నారు. మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రజలకు వివరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఆహార ఉత్పత్తులకు ఇటీవల ప్రకటించిన ఎంఎస్?పీ



ధరలు 2023-24 ఆర్థిక సంవత్సరం నుంచే అమల్లోకి వస్తాయని వివరించారు. ప్రధాన్ మంత్రి కృషి సించాయ్ యోజన కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో చిన్న సాగు నీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయిస్తున్నట్లు చెప్పారు. ఈ పథకం కింద తెలంగాణలో 11 ప్రాజెక్టులకు గానూ రూ.1,248 కోట్లు కేటాయించామన్నారు. రాష్ట్ర రైతులకు ఎరువుల మీద రూ.27 వేల కోట్ల సబ్సిడీని అందిస్తున్నట్లు వెల్లడించారు. ఎకో ఫ్రెండ్లీ లిక్విడ్ నానో యూరియా తయారీ ప్రారంభమైనట్లు చెప్పారు.

# రెండు వాహక నౌకలు.. 35కుపైగా యుద్ధవిమానాలతో విన్యాసాలు.. సత్తాచాటిన ఇండియన్ నేవీ ..!

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూన్ 10:**
ఇండియన్ నేవీ తన సత్తాను మరోసారి చాటుకుంది. రెండు యుద్ధవిమాన వాహక నౌకలతో పాటు జలంతర్గాములు, ఇతర యుద్ధనౌకల కార్యకలాపాలను ఏకకాలంలో సమన్వయం చేస్తూ.. 'ట్విన్ క్యారియర్ సీబీజీ ఆపరేషన్స్ 'ను విజయవంతంగా నిర్వహించింది. అంటే.. రెండు వాహక నౌకలతోకూడిన యుద్ధ బృందంతో ఏకీకృత కార్యకలాపాలు నిర్వహించడం. అరేబియా సముద్రంలో ఈ మేరకు విన్యాసాలు చేపట్టింది. దీనికి సంబంధించిన ఫొటోలను భారత నౌకాదళం ట్విటర్ వేదికగా పంచుకుంది.



'భారత నౌకాదళం అరేబియా సముద్రంలో 35కుపైగా యుద్ధ విమానాలతో 'ట్విన్ క్యారియర్ సీబీజీ ఆపరేషన్'లు చేపట్టింది. ఈ కార్యకలాపాలు దేశ ప్రయోజనాలను పరిరక్షించడంలో నౌకాదళ నిబద్ధతను చాటి చెబుతూనే.. సముద్ర జలాల్లో వైమానిక సేవల దీటైన సామర్థ్యాన్ని ప్రదర్శిస్తాయి. రెండు వాహక నౌకలు.. ఐఎన్ఎస్ విక్రమాదిత్య, ఐఎన్ఎస్ విక్రాంత్‌లతోపాటు ఇతర యుద్ధనౌకలు, జలాంతర్గాములు ఇందులో భాగమయ్యాయి. వీటి కార్యకలాపాల మధ్య ఏకీకరణ.. సముద్ర ఆధారిత వైమానిక శక్తికి, సముద్ర జలాల్లో భారత్ సామర్థ్యానికి బలమైన నిదర్శనం' అని నౌకాదళం పేర్కొంది.



# పనీతిరు ఆధారంగానే టికెట్లు: రేవంత్ రెడ్డి

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్ జూన్ 10:**
యూత్ కాంగ్రెస్ సమావేశంలో పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఉత్సాహభరిత ప్రసంగం చేశారు. యువ నాయకులను ఉత్సాహ పరిచారు.పార్టీ ఆదేశాలకు అనుగుణంగా పని చేసినవారిని పార్టీ తప్పకుండా గుర్తిస్తుందని రేవంత్ రెడ్డి అన్నారు. కర్ణాటకలో మంత్రి పదవి దక్కించుకున్న బోసురాజుగారే దీనికి ప్రత్యక్ష ఉదాహరణ అని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. సమావేశంలో నాలుగు తీర్మానాలు చేశారు. ఏఐసీసీ సెక్రెటరీలు బోసురాజు, నదీమ్ జావీద్ లను అభినందిస్తూ తీర్మానం చేయగా, కొత్తగా నియమితులైన సెక్రెటరీలకు అభినందిస్తూ మరో తీర్మానం చేశారు. బోయినపల్లిలో రాజీవ్ గాంధీ నాలెడ్జ్ సెంటర్ శంఖుస్థాపనకు సోనియాగాంధీని ఆహ్వానించాలని ఇంకో తీర్మానం చేశారు. సీఎల్పీ నాయకుడు భట్టివిక్రమార్క పాదయాత్ర 1000 కి.మీ. పూర్తయిన సందర్భంగా వారిని అభినందిస్తూ నాల్గవ తీర్మానం చేశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని వైస్ ప్రెసిడెంట్స్, జనరల్ సెక్రెటరీలు వారు ఇంఛార్జీలుగా ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ప్రతీ 15 రోజులకు ఒక నివేదిక పంపాలని రేవంత్ రెడ్డి కోరారు. .ఈ ఆరు నెలలు కష్టపడి పనిచేయాలని యువ నేతలకు రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. పనీతిరు ఆధారంగానే టికెట్లు వస్తాయని, సర్వేల ప్రాతిపదికనే టికెట్లు ఇస్తారని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

---

# మణిపుర్ హింసాత్మక ఘటనలు..! శాంతి స్థాపనకు కమిటీ ఏర్పాటు

**ఇయ్యాల్టి న్యూస్, మణిపూర్, జూన్ 10:** హింసాత్మక ఘటనలతో మణిపుర్ అట్టుడికిపోతోన్న విషయం తెలిసిందే. శుక్రవారం సైతం తూటా గాయాలతో ముగ్గురు పౌరులు మృతి చెందారు. మరోవైపు.. రాష్ట్రంలో శాంతి స్థాపన దిశగా కేంద్రం చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే కేంద్ర హోంశాఖ తాజాగా ఓ కమిటీ ని నియమించింది. మణిపుర్ గవర్నర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ శాంతి స్థాపన కమిటీలో ముఖ్యమంత్రి, కొందరు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాసంఘాల నేతలు సభ్యులుగా ఉంటారని పేర్కొంది. జాతుల మధ్య శాంతి స్థాపన ప్రక్రియను సులభతరం చేసేందుకు, వారి మధ్య చర్చల నిర్వహణకు ఈ కమిటీ చొరవ తీసుకుంటుందని ఓ ప్రకటనలో తెలిపింది.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/

## మా సమస్యలు సాల్వ్ అయితేనే..
## ఏషియన్ గేమ్స్‌లో పాల్గొంటాం: రెజ్లర్ సాక్షి మాలిక్



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూన్ 10:** కేంద్ర ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరిస్తేనే తాము ఏషియన్ గేమ్స్‌లో పాల్గొంటామని, లేదంటే లేదని భారత స్టార్ రెజ్లర్ సాక్షి మాలిక్ స్పష్టం చేసింది. తాము ప్రతిరోజు ఎంత మానసిక వేదన అనుభవిస్తున్నామో మీరు అర్థం చేసుకోవడంలేదని ప్రభుత్వాన్ని ఉద్దేశించి ఆమె వ్యాఖ్యానించింది. హర్యానాలోని సోనిపట్‌లో ఓ కార్యక్రమానికి హాజరైన ఆమెను మీడియా పలకరించగా పై వ్యాఖ్యలు చేసింది. కాగా..భారత రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు, బీజేపీ ఎంపీ బ్రిజ్‌భూషణ్ శరన్ సింగ్ తమను లైంగికంగా వేధిస్తున్నాడని గత కొన్నాళ్లుగా మహిళ రెజ్లర్లు ఆరోపిస్తున్నారు. అయినా కేంద్రం స్పందించకపోవడంతో ఆందోళనకు దిగారు. కొన్నాళ్ల ఆందోళన అనంతరం దిగొచ్చిన కేంద్రం జూన్ 15 లోగా విచారణ బ్రిజ్‌భూషణ్‌పై దర్యాప్తు పూర్తిచేయిస్తామని హామీ ఇచ్చింది. దాంతో రెజ్లర్లు తాత్కాలికంగా ఆందోళన విరమించారు.





## మేము శారీరికంగా కలవలేదు..?
# పెళ్లి చేసుకోమని టార్చర్ పెట్టింది...
### అప్సర కేసులో కొత్త ట్విస్ట్..

**ఇయ్యాల్టి న్యూస్, క్రైమ్, జూన్ 10:** అప్సర హత్య కేసు రిమాండ్‌కు తరలించిన నిందితుడు సాయికృష్ణ శంషాబాద్ పోలీస్ స్టేషన్‌లో నానా హంగామా సృష్టించాడు. 'నేను ఆత్మహత్య చేసుకుంటానంటూ గట్టిగా కేకలు వేశాడు. జైలుకు వెళ్లినా బతకను. అప్సరను చంపే ఉద్దేశం నాకు లేదు. పెళ్లి చేసుకోమని కొన్ని రోజులుగా టార్చర్ చేసింది. ఒకవేళ చేసుకోకపోతే పర్సనల్ ఫోటోలు సోషల్ మీడియాలో షేర్ చేస్తానని బెదిరించింది.' అని బోరున విలపిస్తూ పోలీసులకు చెప్పినట్లు తెలుస్తోంది. అంతేకాదు ఆమెతో ఎప్పుడూ శారీరికంగా కలవలేదని పూజారి సాయికృష్ణ పోలీసులకు చెప్పాడట. అప్సరకు చెన్నైకి చెందిన యువకుడితో సంబంధం ఉందంటూ.. పోలీసులు అడిగే ప్రశ్నలకు పొంతలేని సమాధానాలు చెప్పాడు సాయికృష్ణ. కాగా, అప్సరను అత్యంత దారుణంగా చంపాడు పూజారి సాయికృష్ణ. కారు ముందు సీట్‌లో గాఢ నిద్రలో ఉన్న అప్సర మొహంపై కారు కవర్‌తో అదిమి పట్టుకుని.. ఊపిరి ఆడకుండా చేశాడు. అప్పటికే ఆమె చనిపోయింది. అయినా కూడా.. తన వెంట తెచ్చుకున్న బెల్లం రాయితో అప్సర కణతి ఎడమ వైపు 15 సార్లు కొట్టాడు. దీంతో ఆమె ఎడమ కన్ను చిద్రమైంది. చనిపోయిందని నిర్ధారించుకున్న తర్వాత కారు కవర్‌లో అప్సర డెడ్ బాడీని చుట్టాడు. అనంతరం సరూర్‌నగర్ తీసుకొచ్చి మ్యాన్‌హోల్‌లో పడేసిన విషయం విదితమే.

## పదహారేండ్ల నుంచి తోడు లేని మొసలి.. పిల్లకు జననం.. షాక్‌లో శాస్త్రవేత్తలు.?



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్10:** జీవి సృష్టి అనేక ఆడ, మగ కలయికతోనే అని..మగ భాగస్వామి లేకుండా స్త్రీ గర్భం దాల్చదని అందరికీ తెలిసిన విషయమే.. ఈ నియమం మానవులకు మాత్రమే కాదు జంతువులకు కూడా వర్తిస్తుంది. అయితే భాగస్వామి తో పనిలేకుండానే గర్భం దాల్చడం సాధ్యమేనా అని ఎప్పుడైనా ఆలోచించారా? ప్రపంచం నలుమూల ఉన్న శాస్త్రవేత్తలు అలాంటి పద్ధతిని కనుగొనడంలో నిమగ్నమై ఉన్నారు. అయితే భాగస్వామి లేకుండానే ఓ ఆడ మొసలి గర్భం దాల్చిందని మీకు తెలుసా. ఇది వినడానికి మీకు వింతగా అనిపిస్తుందా? అయితే ఇది పూర్తిగా నిజం.

ఆడ మొసలి గర్భవతి అని తెలుసుకున్న శాస్త్రవేత్త ఆశ్చర్యపోయాడు. ఎందుకంటే గుడ్డు పిండంగా మారడానికి స్పెర్మ్ అవసరం. రెప్టైల్ పార్కులో నివసిస్తున్న 18 ఏళ్ల ఆడ మొసలి తోడు లేకుండా 16 సంవత్సరాలు ఒంటరిగా గడిపింది. అయితే ఆశ్చర్యకరంగా 2018 సంవత్సరంలో ఆ మొసలి 14 గుడ్లు పెట్టింది. వీటిలో 7 గుడ్లు పిండాలుగా మారే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. వాటిని మూడు నెలలు పొదిగిన తరువాత ఆరు నాశనం అయ్యాయి. వాటిల్లో ఒకటి మిగిలిపోయింది. ఇప్పుడు అదే గుడ్డు నుంచి మొసలి పుట్టింది.

శాస్త్రవేత్తలు ఈ చిన్నారి మొసలి జననం గురించి పరిశోధించగా... ఈ పిండం సరిగ్గా ఆ ఆడ మొసలిలా ఉందని తేలింది.

ఈ బుల్లి మొసలి తల్లిలా ఉందని శాస్త్రవేత్తలు తెలిపారు. అయితే ఇప్పుడు పుట్టిన మొసలి మగ, ఆడ అనే అధరాలు తెలియాల్సి ఉందని.. చెప్పిన శాస్త్రవేత్తలు ఈ చిన్న మొసలి గురించి మాట్లాడుతూ.. ఇది ఫ్యాకల్టేటివ్ పార్థినోజెనిసిస్ ఫలితమని పేర్కొన్నారు. దీని కారణంగా ఈ బిడ్డ తల్లిలా పూర్తి లేదా సగం క్లోన్ లాగా కనిపిస్తుంది.

## బిపర్జోయ్ తుఫాన్ తీవ్రరూపం..ఐఎండీ హెచ్చరిక

**ఇయ్యాల్టి న్యూస్, వెదర్, జూన్ 10:** బిపర్జోయ్ తుపాను మరింత తీవ్రరూపం దాల్చనుందని భారత వాతావరణ కేంద్రం ప్రకటించింది. రానున్న 24 గంటల్లో బిపార్జోయ్ తుపాను మరింత బలపడి ఉత్తర–ఈశాన్య దిశగా కదులుతుందని భారత వాతావరణ విభాగం వెల్లడించింది. ప్రస్తుతం బిపర్జోయ్ తుపాను గోవాకు పశ్చిమాన 690 కిలో మీటర్లు, ముంబైకి పశ్చిమ నైరుతి దిశలో 640 కిలో మీటర్లు..,పోర్‌బందర్‌కు నైరుతి దిశలో 640 కిలో మీటర్ల దూరంలో ఉంది. ఈ తుపాను కారణంగా గంటకు 145 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయి. దీని ప్రభావంతో కర్ణాటక, గోవా, మహారాష్ట్ర తీర ప్రాంతాల్లో భారీ వర్షాలు, బలమైన గాలులు వీచే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరించింది.



### బీచ్ మూసివేత..

బిపర్జోయ్ తుపాను కారణంగా గుజరాత్ తీరంలోని వల్సాద్ లోని తిథాల్ బీచ్ వద్ద అలలు భారీగా ఎగిసిపడుతున్నాయి. తుపాను హెచ్చరికల నేపథ్యంలో వల్సాద్ అధికారులు ముందుజాగ్రత్త చర్యగా టిథాల్ బీచ్ ను మూసివేశారు. సముద్రంలో ఉన్న మత్స్యకారులు వెనక్కు రావాలని ప్రకటించారు. అరేబియా సముద్రంలో జూన్ 14 వరకు చేపల వేటను నిలిపేయాలని మత్స్యకారులకు సూచించింది.

మరికొన్ని గంటల్లో బిపర్జోయ్ తుపాను తీవ్రరూపం దాల్చే అవకాశం ఉన్నందున కేరళ, కర్ణాటక, లక్షద్వీప్, దక్షిణ గుజరాత్, సౌరాష్ట్ర సహా తీర ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు, ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. ఈ క్రమంలోనే కేరళలోని తిరువనంతపురం, కొల్లం, పతనంతిట్ట, అలప్పుజ, కొట్టాయం, ఇడుక్కి, కోజికోడ్, కన్నూర్ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

### అమెజాన్ ఫారెస్ట్‌లో వండర్... కుప్పకూలిన ప్లెయిన్..
## 40 రోజుల తర్వాత దొరికిన చిన్నారులు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 10:** కొలంబియాలోని కాక్వెటా రాష్ట్రంలోని సోలానో జంగిల్‌లో జరిగిన ఘోరమైన విమాన ప్రమాదంలో తప్పిపోయిన నలుగురు స్వదేశీ పిల్లలు ప్రాణాలతో బయటపడ్డారు. కొలంబియా సైనికులచే వారు సజీవంగా గుర్తించ డానికి ముందు 40 రోజుల పాటు వారు అడవిలోనే సంచరించారు. జూన్ 9న వెల్లడైన రెస్క్యూ ప్రకటన ప్రకారం ప్రస్తుతం వారు సురక్షితంగా ఉన్నారు, వైద్యులు చికిత్స అందిస్తున్నారు. నలుగురు పిల్లల బృందం తమ తల్లితో కలిసి అమెజానియన్ గ్రామం



అరరాకురా నుండి శాన్ జోస్ డెల్ గువియార్‌కు వెళ్తుండగా విమానం కూలిపోయింది. క్యూబా నుంచి బొగోటాకు తిరిగి వచ్చిన ఆ దేశాధ్యక్షులు గుస్తావో పెట్రో.. ఈ విషయంపై మాట్లాడారు. కాల్పుల విరమణ ఒప్పందంపై నేషనల్ లిబరేషన్ ఆర్మీ రెబల్ గ్రూఫ్ ప్రతినిధులతో సంతకం చేశారు. యువకుడు మనుగడకు ఇదొక ఉదాహరణ అన్న గుస్తావో.. ఈ సంఘటన చరిత్రలో నిలిచి పోతుందని చెప్పారు. ఏడుగురు ప్రయాణికులతో పాటు ఓ పైలట్ ప్రయాణిస్తోన్న ఓ సెస్నా ఇంజిన్ ప్రొపెల్లర్ విమానం.. టేకాఫ్ అయిన కాసేపటికే ఇంజిన్ లో వైఫల్యం కారణంగా భూమిపై పడిపోయింది. చిన్న విమానం కావడంతో కొద్దిసేపటికే రాడార్ నుంచి పడిపోయింది. అనంతరం ప్రాణాలతో బయటపడిన వారి కోసం అధికారులు అన్వేషించడం మొదలుపెట్టారు. మే 1న తెల్లవారు జామున ఈ ప్రమాదం జరగగా.. రెండు వారాల తర్వాత అంటే మే 16న ఓ సెర్చింగ్ టీం దట్టమైన అమెజాన్ అడవుల్లో విమానాన్ని కనుగొంది. విమానంలో ప్రయాణించిన ముగ్గురు వ్యక్తుల మృతదేహాలను గుర్తించారు. కానీ అందులో ఉన్న పిల్లల ఆచూకీ మాత్రం దొరకలేదు. ఈ ఘటనతో వారు బతికే ఉన్నారని అధికారులు భావించారు. ఆ తర్వాత 13, 9, 4, 11 నెలల వయసున్న నలుగురు తోబుట్టువులను ట్రాక్ చేయడానికి కొలంబియా 150మంది సైనికులను అడవికి పంపించింది. వారిని గుర్తించేందుకు సైనికులు స్థానిక తెగల ప్రజలు, వాలంటీర్ల సహాయం కూడా తీసుకున్నారు.

ఈ క్రమంలోనే వారు వెంట తీసుకెళ్లిన రెస్క్యూ కుక్కల ద్వారా జూన్ 9న థర్మల్ దుప్పట్లలో చుట్టబడిన పిల్లలను సైన్యం గుర్తించింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ.. పిల్లల ఫొటోలను కూడా ట్వీట్ చేసింది. పిల్లలు దొరికినప్పుడు ప్రమాదం జరిగిన ప్రదేశానికి ఎంత దూరంలో ఉన్నారో మాత్రం అధికారులు చెప్పలేదు.


### పెళ్లి టైంలో సెల్ ఫోన్‌లో వరుడు..
## వధువు చేసిన పనికి అంతా షాక్...?

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్10: అందరి జీవితాల్లో అతి ముఖ్యమైన ఘట్టం పెళ్లి. బంధువులను, స్నేహితులను పిలిచి ఘనంగా చేసుకోవాలని అనుకుంటారు. పెళ్లికి వచ్చిన ప్రతి ఒక్కరిని పలకరిస్తూ అభినందనలు తీసుకుంటారు. ఇక మరొకవైపు తమ జీవితంలో భాగస్వామికి ఆ సమయం నుంచి ప్రాధాన్యత ఇస్తారు. చేతిలో చేయి వేసి ఇంకెప్పుడూ వీడననే ప్రమాణాలు ఆ క్షణం నుంచే ప్రారంభం అవుతాయి. కానీ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఒక వీడియోను చూస్తే ఇందుకు భిన్నంగా కనిపిస్తుంది. పెళ్లి చాలా ఘనంగానే జరిగింది. అతిథులు కూడా వందల సంఖ్యలో వచ్చారు. అన్నీ అనుకున్నట్లే జరిగాయి. వధూవరులు చేతిలో చేయి వేసి వీడలేదు. అయితే వరుడు వధువును ఏమాత్రం పట్టించుకోకుండా ఫోన్?లో మునిగిపోయాడు. పెళ్లి వేదిక నుంచి బయటికి వస్తుండగా తీసిన వీడియోలో అతడు ఫోన్‌లో ఎలా మునిగిపోయాడో చూడొచ్చు. ఈ వీడియో చూసేవారికి అనిపిస్తుంది గురుడి వైవాహిక జీవితం ఇక ముగిసినట్టే అని. అనుకున్నట్లుగానే జరిగింది.



### ఒకే రన్‌వేపై ఢీ కొన్న
## రెండు విమానాలు.. ఆ తర్వాత..?

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 10:** ఒకే రన్‌వే పైకి రెండు విమానాలు వస్తే ఏమవుతుంది. అది ఊహించటం కూడా భయంకరంగా ఉంది కదా..? కానీ.. ఇలాంటి సంఘటనే జపాన్ రాజధాని టోక్యో నగరంలో చోటు చేసుకుంది. టోక్యోలోని హనెడా ఎయిర్‌పోర్ట్‌లో ఇవాళ ఉదయం 11 గంటలకు ఒకే రన్ వేపైకి రెండు విమానాలు వచ్చాయి. కానీ, అదృష్ట వశాత్తు త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. రెండు వాణిజ్య విమానాలు ప్రమాదవశాత్తు రన్‌వేపై ఢీకొన్నాయి. అయితే ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదని అధికారులు వెల్లడించారు. టోక్యోలోని హనేడా విమానాశ్రయంలో స్థానిక కాలమానం ప్రకారం, ఈ సంఘటన ఇయ్యాల ఉదయం 11 గంటలకు జరిగింది.



బ్యాంకాక్ నుంచి బయల్దేరిన థాయ్ ఎయిర్‌వేస్ ఇంటర్నేషనల్ విమానం, తైపీకి బయల్దేరిన ఇవా ఎయిర్‌వేస్ విమానం ఒకేసారి రన్‌వేపైకి వచ్చి ఒకదానికొకటి ఢీకొన్నాయి. వెంటనే పైలట్లు అప్రమత్తమై విమానాలను నిలిపివేశారు. ఒకే రన్‌వేపై రెండు విమానాలు ఆగి ఉన్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదు. అయితే, ఒక విమానం రెక్కలు (రెక్క) స్వల్పంగా దెబ్బతిన్నాయి. రెక్కల భాగాలు రన్‌వేపై పడిపోయాయి. అయితే ఈ ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. రన్‌వేపై ఒకేసారి రెండు విమానాలు ఎలా ల్యాండ్ అయ్యాయో స్పష్టంగా తెలియలేదు. దీనిపై విమానయాన సంస్థలు కానీ, విమానాశ్రయ అధికారులు కానీ స్పందించలేదు. విమానాశ్రయంలో నాలుగు రన్‌వేలు ఉన్నాయి. ప్రస్తుతం ఘటన జరిగిన రన్‌వేను తాత్కాలికంగా మూసివేశారు. కొన్ని విమానాల రాక ఆలస్యమైనట్లు అధికారులు తెలిపారు.

## సీక్రెట్ డాక్యుమెంట్ల కేసు.. ట్రంప్‌కు సమన్లు..



### ఈ నెల 13న కోర్టుకు రావాలంటూ ఆదేశం - నోటీసులు జారీ చేసిన ఫెడరల్ గ్రాండ్ జ్యూరీ
### ఆరోపణలు రుజువైతే ట్రంప్ జైలుకెళ్లే చాన్స్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 10:** రహస్య పత్రాల కేసులో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై ఫెడరల్ గ్రాండ్ జ్యూరీ అభియోగాలు నమోదు చేసింది. జూన్ 13 మయామిలోని ఫెడరల్ కోర్టు హౌస్‌లో హాజరు కావాలని సమన్లు పంపింది. ఈ విషయాన్ని ట్రంప్ స్వయంగా శుక్రవారం వెల్లడించారు. అమెరికా చరిత్రలోనే ఓ సిట్టింగ్ లేదా మాజీ అధ్యక్షుడిపై ఇలా ఫెడరల్ అభియోగాలు నమోదవ్వడం ఇదే తొలిసారి. అయితే, ఈ విషయంపై యూఎస్ జస్టిస్ డిపార్ట్?మెంట్ నుంచి ఎలాంటి ప్రకటన వెలువడలేదు. ఫెడరల్ జ్యూరీ ఆరోపణలు కోర్టులో రుజువైతే ట్రంప్ జైలుకెళ్లాల్సి ఉంటుంది. అంతేకాదు, 2024 అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి దూరమయ్యే అవకాశాలు లేకపోలేదు.

### ఏడు క్రిమినల్ కౌంట్స్‌తో ఆరోపణలు

దేశ రక్షణకు సంబంధించిన రహస్య పత్రాలు ఉద్దేశపూర్వకంగా తనవద్దే ఉంచుకోవడం, తప్పుడు ప్రకటనలు చేయడం, న్యాయ ప్రక్రియను అడ్డుకోవడం, కుట్ర వంటి అభియోగాలు డొనాల్డ్ ట్రంప్‌పై నమోదైనట్లు ఆయన తరఫు అడ్వకేట్ జేమ్స్ ట్రస్టీ వెల్లడించారు. ఏడు క్రిమినల్ కౌంట్స్‌తో ట్రంప్‌పై ఈ అభియోగాలు నమోదైనట్లు యూఎస్ జస్టిస్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన ఒకతను తెలిపాడు.

### నేను అమాయకుడిని: డొనాల్డ్ ట్రంప్

తాను అమాయకుడినని, ఏ తప్పు చేయలేదని తన సోషల్ మీడియా 'ట్రూత్ సోషల్'లో ట్రంప్ వీడియో పోస్టు చేశారు. 13వ తేదీన మయామిలోని ఫెడరల్ కోర్టు హౌస్?లో హాజరుకావాల్సి ఉందన్నారు. ఓ మాజీ అధ్యక్షుడికి ఈ పరిస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదని తెలిపారు. తప్పుడు కేసులు బనాయించి తనను అధ్యక్ష పదవి రేసులో నుంచి తప్పించాలని కుట్ర పన్నారని ట్రంప్ ఆరోపించారు. ఈ కుట్రలో అవినీతితో నిండిపోయిన బైడెన్ సర్కారు హస్తం ఉందని విమర్శించారు.

## కుక్క మాంసానికి అక్కడ గ్రీన్ సిగ్నల్ !!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్10:**
కుక్క మాంసం ఎగుమతులు, విక్రయాలపై నాగాలాండ్ సర్కారు తీసుకున్న నిర్ణయాన్ని గౌహతి హైకోర్టు కోట్టేసింది. వాణిజ్య అవసరాల కోసం కుక్కల దిగుమతి, వాటితో వర్తకం, రెస్టారెంట్లలో వాణిజ్య ప్రాతిపదిక, వాటి మాంసం విక్రయాలను నిషేధిస్తూ నాగాలాండ్ కేబినెట్ నిర్ణయం తీసుకుంది.

కుక్క మాంసం ఎగుమతులు, విక్రయాలపై నాగాలాండ్ సర్కారు తీసుకున్న నిర్ణయాన్ని గౌహతి హైకోర్టు కోట్టేసింది. వాణిజ్య అవసరాల కోసం కుక్కల దిగుమతి, వాటితో వర్తకం, రెస్టారెంట్లలో వాణిజ్య ప్రాతిపదిక, వాటి మాంసం విక్రయాలను నిషేధిస్తూ నాగాలాండ్ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. నిషేధ ఉత్తర్వులు జారీ చేయడానికి చీఫ్ సెక్రటరీ తగిన వ్యక్తి కాదని చెప్పింది హైకోర్టు. ఈ నిషేధాన్ని 2020 నవంబర్ లోనే సింగిల్ బెంచ్ ధర్మాసనం తాత్కాలికంగా నిలిపివేసింది. ఇదే కేసుపై హైకోర్టు కోహిమా బెంచ్ జస్టిస్ మర్లి వంకున్ ఆధ్వర్యంలోని ధర్మాసనం తీర్పు చెప్పింది. కుక్కల మాంసం విక్రయాల విషయంలో కేబినెట్ నిర్ణయాన్ని కొట్టివేసింది. కోహిమా మున్సిపల్ కౌన్సిల్ పరిధిలో శునకాలతో వ్యాపారం నిర్వహించే లైసెన్స్‌డ్ వర్తకులు ఈ పిటిషన్ దాఖలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సవాలు చేశారు. ఆహార భద్రత చట్టాన్ని తప్పుగా అన్వయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసినట్టు హైకోర్టుకు విన్నవించారు.



ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/
జనరల్ న్యూస్
శనివారం 10, జూన్ 2023


## బ్లాక్ డ్రెస్‌లో హాట్ ఫోజులు..

### తాజా ఫోటోలతో సెగలు పుట్టిస్తున్న జాన్వీ

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 10:** దఢక్ చిత్రంతో అందాల తార శ్రీదేవి వారసురాలిగా ఇండస్ట్రీలో అడుగు పెట్టింది జాన్వీ కపూర్. తర్వాత పలు బాలీవుడ్ చిత్రాల్లో నటించింది ఈ భామ. ఎన్టీఆర్ సరసన దేవర చిత్రంతో తెలుగు తెరకు పరిచయం కానుంది ఈ ముద్దుగుమ్మ. నిత్యం తన గ్లామరస్ అండ్ ఫ్యాషనబుల్ ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేస్తుంటుంది ఈ అమ్మడు. తాజాగా ఈ భామ షేర్ చేసిన ఫోటోలను చూసి ఫాన్స్ ఫిదా అవుతున్నారు.






**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 10:** ఈ మధ్య జబర్దస్త్ లోకి వచ్చి బాగా ఫేమస్ అయింది వర్ష.. అంతకుముందు కొన్ని సీరియల్స్ లో నటించిన వర్షకి పెద్దగా పాపులర్ కాలేదు.. అయితే ఎప్పుడైతే జబర్దస్త్ లోకి ఎంట్రీ ఇచ్చిందో అప్పటి నుంచి ఈ అమ్మడు క్రేజ్ అమాంతం పెరిగిపోయింది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటున్న ఈ భామ ఎప్పటికప్పుడు తన హాట్ ఫోటో షూట్ లు సోషల్ మీడియాలో షేర్ చేస్తూ వస్తోంది.

## చూపులతోనే చంపేస్తున్న జబర్దస్త్ భామ..


### వర్ష హాట్ పిక్స్ వైరల్

## చూసి ముర్వాలె.....



### సంయుక్త బ్యూటీ ట్రీట్.. బొమ్మలా మెరిసిపోతుందిగా అంటూ నెటిజన్స్ కామెంట్స్

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 10:** పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, రానా దగ్గుబాటి కలిసి నటించిన చిత్రం భీమ్లానాయక్. బాక్సాఫీస్ వద్ద ఈ మూవీకి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇందులో నిత్యామీనన్, సంయుక్త మీనన్ కథానాయికలుగా నటించారు. అయితే ఈ సినిమాతోనే తెలుగు తెరకు పరిచయమైంది సంయుక్త. ఈ చిత్రంలో రానా భార్యగా కనిపించి నటనపరంగా ప్రశంసలు అందుకున్నారు.



## అందం బందీ అయింది...
## వన్నె తగ్గని అందంతో స్నేహ..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 10:**
తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా పరిచయం అవసరం లేని పేరు స్నేహ. తన నటనతో టాలీవుడ్ ఆడియన్స్?ను ఆకట్టుకుంది స్నేహ. అందం, అభినయంతో సౌత్ ఇండస్ట్రీలో తనకంటూ స్పెషల్ ఇమేజ్ తెచ్చుకుంది. గ్లామర్ పాత్రలు కాకుండా హెూమ్లీ పాత్రలను ఎంచుకుంటూ ఫ్యామిలీ ఆడియన్స్ మనసు దొచుకుంది. రాధ గోపాలం.. శ్రీరామదాసు.. వంటి చిత్రాల్లో నటించి మెప్పించింది. తాజాగా ఈమె సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలకు ఫాన్స్ ఫిదా అవుతున్నారు.




## వరుణ్‌తేజ్ - లావణ్య త్రిపాఠి ఎంగేజ్‌మెంట్..
### సందడి చేసిన చిరంజీవి దంపతులు



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 10:**
హైదరాబాద్‌లోని నాగబాబు నివాసంలో నిన్న రాత్రి మెగాస్టార్? చిరంజీవి - సురేఖ దంపతుల సమక్షంలో మెగా ప్రిన్స్? వరుణ్ తేజ్–లావణ్య త్రిపాఠి నిశ్చితార్థం జరిగింది. పవన్‌కల్యాణ్, అల్లు అర్జున్, సాయిధరమ్ తేజ్, రామ్‌చరణ్ తేజ్, అల్లు అరవింద్, వైష్ణవ్ తేజ్.. ఇలా కుటుంబసభ్యులు మాత్రమే ఈ వేడుకలో పాల్గొన్నారు. అయితే శనివారం.. వరుణ్ తేజ్–లావణ్య త్రిపాఠిది అద్భుతమైన జోడీ అని మెగాస్టార్ చిరంజీవి ప్రశంసలు కురిపించారు. నిశ్చితార్థం చేసుకున్న సందర్భంగా కొత్త జంటకు శుభాకాంక్షలు తెలుపుతూ.. ట్విటర్‌లో ఓ పోస్ట్ పెట్టారు చిరు. "నిశ్చితార్థంతో ఒక్కటైన వరుణ్‌తేజ్ – లావణ్య త్రిపాఠికి నా హృదయపూర్వక అభినందనలు. మీ జంట అద్భుతంగా ఉంది. అందరి ప్రేమాభిమానాలతో మీ జీవితం సంతోషంగా సాగాలని కోరుకుంటున్నా" అని చిరంజీవి రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. మంచు లక్ష్మీ ప్రగ్యాజైశ్వాల్, కోన వెంకట్ తదితరులు కూడా ఈ జంటకు శు భాకాంక్షలు చెప్పారు.

## యానిమల్ మూవీ క్రేజీ అప్డేట్.. ప్రీ టీజర్‌కు ముహూర్తం ఫిక్స్

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 10:** ఇండియన్ సినిమా హిస్టరీలోనే ది మోస్ట్ వైలెంట్ సినిమాగా తెరకెక్కుతున్న మూవీ 'యానిమల్'. ఒక్క పోస్టర్ తోనే సినిమాపై తిరుగులేని హైప్ వచ్చిందంటే ఆశా మాశీ కాదు. ఆ మధ్య కబీర్ సింగ్ రిలీజయ్యాక సందీప్ రెడ్డి వంగా ఓ ఇంటర్వ్యూలో అందరూ కబీర్ సింగ్ ను వైలెంట్ ఫిలిం అంటున్నారు. అసలైన వైలెంట్ సినిమా అంటే ఏంటో నా తర్వాతి సినిమాలో చూపిస్తా అని బోల్డ్ స్టేట్ మెంట్ ఇచ్చాడు. చెప్పినట్టుగానే అసలైన వైలెంట్ ఫిలిమ్ చూపించబోతున్నట్లు పోస్టర్ తోనే స్పష్టం చేశాడు సందీప్ రెడ్డి వంగా. అర్జున్ రెడ్డితో టాలీవుడ్ లో ట్రెండ్ సెట్ చేసిన సందీప్ రెడ్డి.. ఆ తర్వాత అదే సినిమాను హిందీలో రీమేక్ చేసి అక్కడ కూడా ట్రెండ్ సెట్ చేశాడు. ఇక ఇప్పుడు రణ్‌బీర్ కపూర్ తో యానిమాల్ అనే వైలెంట్ యాక్షన్ సినిమా చేస్తున్నాడు. మరో రెండు నెలల్లో విడుదల కానున్న ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటుంది.




ఇదిలా ఉంటే తాజాగా మేకర్స్ ఈ సినిమాకు సంబంధించిన బిగ్ అప్డేట్ ను చిత్రబృందం ప్రకటించింది. ఈ సినిమా ప్రీ టీజర్ ను జూన్ 11 ఉదయం 11 గంటల 11 నిమిషాలకు రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఇక ఇప్పటికే ఈ సినిమాపై ఓ రేంజ్ లో హైప్ ఉంది. ఇక ఇప్పుడు ప్రీ టీజర్ హైప్ ను మరో స్థాయికి తీసుకెళ్తుందని చిత్రబృందం ధీమాగా ఉంది. గ్యాంగ్ స్టర్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో రష్మిక హీరోయిన్ గా నటిస్తుంది. బాలీవుడ్ స్టార్ అనీల్ కపూర్.. రణ్బీర్ కు ఫాదర్ గా కనిపించనున్నాడు. ఇటీవలే రణ్‌బీర్ కపూర్ కు సంబంధించిన కొన్ని ఫోటోలు లీకై నెట్టింట తెగ వైరల్ అయ్యాయి. అందులో క్లీన్ షేవ్ తో ఉన్న రణ్‌బీర్ లుక్ ప్రేక్షకులను తెగ ఆకట్టుకుంటుంది. ఈ సినిమాలో రణ్‌బీర్ ఫిజిక్స్ లెక్చరర్ గా కనిపించనున్నట్లు తెలుస్తుంది. రివేంజ్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమా ఆగస్టు 11న హిందీతో పాటు తెలుగు, తమిళ భాషల్లో విడుదల కానుంది.




## బాలయ్య
## తెలంగాణ యాస...
## భగవంత్ కేసరి టీజర్ రిలీజ్..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 10:**
డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో నందమూరి నటసింహం బాలకృష్ణ నటిస్తోన్న చిత్రం భగవంత్ కేసరి. మాస్ యాక్షన్ నేపథ్యంలో రాబోతున్న ఈ సినిమాలో కాజల్ కథానాయికగా నటిస్తుండగా.. యంగ్ బ్యూటీ శ్రీలీల కీలకపాత్రలో నటిస్తుంది. కొద్ది రోజులుగా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీగా అంచనాలు నెలకొన్నాయి. ఇక ఇటీవల విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ లో సైతం బాలయ్య సరికొత్త లుక్ లో కనిపించడంతో ఈ మూవీ మరింత క్యూరియాసిటి ఏర్పడింది. బాలయ్య పుట్టిన రోజు సందర్భంగా సినిమా టీజర్ రిలీజ్ చేశారు మేకర్స్. హైదరాబాద్ శ్రీ భ్రమరాంబ థియేటర్‌లో నందమూరి బాలకృష్ణ భగవంత్ కేసరి టీజర్ లాంచ్ ని చిత్రయూనిట్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో నిర్మాతలు, డైరెక్టర్ అనిల్ రావిపూడి పాల్గొన్నారు. బాలయ్య అభిమానులు సందడి చేశారు.

ఈ సినిమా తెలంగాణ యాసలో తెరకెక్కుతుంది. ఒక నిమిషం15 సెకండ్స్ ఉన్న టీజర్ లో బాలయ్యని మరోసారి మాస్ గా చూపించబోతున్నారు. ఈసారి తెలంగాణ మాస్ లో చూపించబోతున్నారు అనిల్. తెలంగాణ యాసలో, హిందీలో డైలాగ్స్ చెప్పి బాలయ్య అదరగొట్టారు. మాస్ BGMతో పాటు చివర్లో క్లాస్ మ్యూజిక్ ఆకట్టుకుంటుంది. నేలకొండ భగవత్ కేసరి.. ఈ పేరు చాలా యేండ్లు యాద్ ఉంటది అంటూ బాలయ్య చెప్పిన డైలాగ్ అదిరిపోయింది. ఈ సినిమాను షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై హరీష్ పెద్ది, సాహు గారపాటి నిర్మిస్తున్నారు. విజయ దశమి కానుకగా ఈ మూవీ గ్రాండ్ గా రిలీజ్ కానుంది.



## ఐదు పదుల వసయసులో...
## తరగని అందంతో సుస్మితా..?

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 10:**
తాజాగా ఆమె స్విమ్ సూట్ ఫోటోస్ సోషల్ మీడియాలో వైరలవు తున్నాయి. 1997లో రత్సగన్ అనే తమిళ్ సినిమాతో తెరంగేట్రం చేసింది సుస్మితా. మిస్ యూనివర్స్ టైటిల్ గెలుచుకున్న ఈ బ్యూటీ ఇండస్ట్రీలోని అగ్రకథానాయకులతో నటించింది. ముఖ్యంగా ఒకేఒక్కడు సినిమాలోని షకలకా బేబీ పాటతో సౌత్ ఇండస్ట్రీలోనే ఫేమస్ అయ్యింది. ఇక ఇప్పటికీ ఫిల్మ్ ఇండస్ట్రీలో చురుగ్గా ఉంటూ పలు చిత్రాలు, వెబ్ సిరీస్ చేస్తుంది సుస్మిత. ఆమె చివరగా 2015లో బెంగాలీ చిత్రం నిర్బాగ్ లో నటించింది. 47ఏళ్ల ఈ అందాల హీరోయిన్ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటుంది. ఎప్పటికప్పుడు తన లేటేస్ట్ ఫోటోస్, వీడియోస్ షేర్ చేస్తూ ఫాలోవర్లతో టచ్ లో ఉంటుంది సుస్మితా. ప్రస్తుతం సుస్మితకు ఇన్‌స్టాగ్రామ్ లో 7 మిలియన్లకు పైగా ఫాలోవర్లు ఉన్నారు. ఆమె పోస్ట్ చేసిన గ్లామర్ ఫోటోలు, వీడియోలకు చాలా లైక్స్ వస్తున్నాయి. తాజాగా స్విమ్ సూట్ ఫోటోస్ షేర్ చేస్తూ.. 'ప్రయాణం చేసిన ప్రతిసారీ నేను మళ్లీ జన్మిస్తుంటాను. నేను కష్టపడి పనిచేస్తాను, విశ్రాంతి కోసమే ప్రయాణాన్ని ఎంపిక చేసుకుంటాను' అంటూ క్యాప్షన్ ఇచ్చింది.

Published by: Rathnasri Latha on Behale of RRR Media Patel Nagar chowrasta.. Amberpet.. Hyderabad.. Telangana. 500013 cell: 888643 1510, 9949 152838